ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

జాతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 16.04.2024 సమయం: 12.50 గంటలు

ముఖ్యాంశాలు

1. కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు తమ రాజకీయ ప్రయోజనాల కోసం రాజ్యాంగాన్ని ఆయుధంగా ఉపయోగించుకునేందుకు ప్రయత్నిస్తున్నాయని ప్రధానమంత్రి, బీజేపీ సీనియర్ నేత నరేంద్ర మోదీ అన్నారు.
2. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు పశ్చిమబెంగాల్ లో ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారు.
3. రానున్న లోక్ సభ , ఒడిశా శాసనసభ, తెలంగాణ, ఉత్తరప్రదేశ్ ఉప ఎన్నికల్లో పోటీ చేసే భారతీయ జనతా పార్టీ అభ్యర్ధుల జాబితాను ఆ పార్టీ ఈరోజు విడుదల చేసింది.
4. లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉత్తరాఖండ్ లో ప్రధాన రాజకీయ పార్టీలు కాంగ్రెస్, బిజేపి తమ ప్రచారాన్ని ఉధృతంగా కొనసాగిస్తున్నాయి.

--------

**BIHAR PM VISIT**

కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు తమ రాజకీయ ప్రయోజనాల కోసం రాజ్యాంగాన్ని ఆయుధంగా ఉపయోగించుకునేందుకు ప్రయత్నిస్తున్నాయని ప్రధానమంత్రి, బీజేపీ సీనియర్ నేత నరేంద్ర మోదీ అన్నారు. ఈ ఉదయం బీహార్, గయాలోని గాంధీ మైదాన్‌లో జరిగిన బహిరంగ సభలో మోదీ ప్రసంగిస్తూ, బీజేపీ రాజ్యాంగాన్ని మారుస్తుందని ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ప్రతిపక్షాలు ప్రయత్నిస్తున్నాయని అన్నారు. రాజ్యాంగాన్ని ఎవరూ మార్చలేరని మోదీ చెప్పారు. రాజ్యాంగ దినోత్సవాన్ని సంస్థాగతంగా నిర్వహించడం ద్వారా, ప్రజల్లో రాజ్యాంగ స్ఫూర్తిని నింపేందుకు బిజెపి ప్రయత్నించిందని మోదీ అన్నారు. ప్రతిపక్షాల కుయుక్తులను

ఎన్నికల్లో ఓటుహక్కు ద్వారా ప్రజలు ఓడిస్తారన్న ఆశాభావాన్ని ప్రధానమంత్రి వ్యక్తం చేశారు. కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు సనాతన ధర్మాన్ని దుర్వినియోగం చేస్తున్నాయని, అవమానిస్తున్నాయని మోదీ ఆరోపించారు. ఈ మధ్యాహ్నం పూర్నియాలోని రంగభూమి మైదాన్‌లో మోదీ మరొక బహిరంగ సభలో పాల్గొంటారు.

**WB- PM**

ప్రధానమంత్రి, బిజెపి సీనియర్ నేత నరేంద్రమోదీ ఈరోజు పశ్చిమబెంగాల్ లో రెండు బహిరంగ సభల్లో ప్రసంగిస్తారు. విజయ్ సంకల్ప యాత్రలో బాలూర్ ఘాట్ పార్లమెంటరీ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న అభ్యర్థికి మద్దతుగా అక్కడ రైల్వే గ్రౌండ్ లో ప్రధానమంత్రి మొదట ప్రసంగిస్తారు. అనంతరం రాయ్ గంజ్ సభలో ప్రసంగిస్తారు.

## J & K:  SHAH- PILOT

లోక్ సభ ఎన్నికల్లో భాగంగా బీజేపీ సీనియర్ నేత అమిత్ షా, కాంగ్రెస్ సీనియర్ నేత సచిన్ పైలట్ - జమ్ము, కథువాల్లో ఈరోజు సభలు, సమావేశాల్లో పాల్గొంటారు. పాలౌరా సమీపంలోని మన్వాస్ బిర్దారి గ్రౌండ్ లో జరిగే ర్యాలీలో ప్రసంగిస్తారు. అదే సమయంలో కథువాలో సచిన్ పైలట్ కాంగ్రెస్ ర్యాలీలో పాల్గొంటారు. లోక్ సభ ఎన్నికల మొదటి దశ ఎన్నికల ప్రచారం ముగుస్తున్న సమయంలో కీలక లోక్ సభ స్థానాలైన ఉదంపూర్, జమ్మూలో  బీజేపీ, కాంగ్రెస్ వ్యూహాత్మంగా వ్యవహరిస్తున్నాయి. ఉదంపూర్ లోక్ సభ స్థానంలో బీజేపీ అభ్యర్థి, కేంద్రమంత్రి జితేంద్ర సింగ్, కాంగ్రెస్ అభ్యర్థి చౌదరి లాల్ సింగ్ మధ్య గట్టి పోటీ నెలకొంది. ఈనెల 19న  ఉదంపూర్ లో పోలింగ్ జరుగుతుంది. జమ్మూలో బీజేపీ అభ్యర్థి జుగల్ కిశోర్= కాంగ్రెస్ అభ్యర్థి రమన్ భల్లా మధ్య ప్రధాన పోటీ ఉండగా, ఇతర పార్టీ అభ్యర్థులు కూడా తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నాయి. జమ్మూ లోక్ సభ స్థానం నాలుగు జిల్లాలో పరిధిలో విస్తరించి ఉంది. రెండో దశ ఎన్నికల్లో భాగంగా ఈనెల 26న ఇక్కడ పోలింగ్ జరగనుంది.

**BJP LIST**

రానున్న లోక్ సభ , ఒడిశా శాసనసభ, తెలంగాణ, ఉత్తరప్రదేశ్ ఉప ఎన్నికల్లో పోటీ చేసే భారతీయ జనతా పార్టీ అభ్యర్థుల జాబితాను ఆ పార్టీ ఈరోజు విడుదల చేసింది. కాగా ఒడిశా శాసనసభకు 21 మంది అభ్యర్ధులను ప్రకటించింది. వీరిలో దిలీప్ రే కు రూర్కెలా నుంచి టికెట్ లభించగా బంగ్రీ కోసీ నుంచి సంజాలి ముర్ము, ఝురీగాం నుంచి నర్సింగ్ బత్రా , జగత్ సింగ్ పూర్ నుంచి అమరేంద్ర దాస్, పోటీ చేస్తారు. అలాగే మహారాష్ట్ర, పంజాబ్, ఉత్తరప్రదేశ్, పశ్చిమబెంగాల్ లోక్ సభ సీట్లకు 7 గురు అభ్యర్ధుల జాబితాను కూడా బిజెపి విడుదల చేసింది. తెలంగాణ, ఉత్తరప్రదేశ్ ఉప ఎన్నికల్లో పోటీ చేసే 5గురు అభ్యర్థుల పేర్లను బిజెపి పార్టీ విడుదల చేసింది.

\- ఎస్ ఎస్ డి

Uttarakhand Lok Sabha Elections

రానున్న లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉత్తరాఖండ్ లో ప్రధాన రాజకీయ పార్టీలు కాంగ్రెస్, బిజెపి తమ ప్రచారాన్ని ఉధృతంగా కొనసాగిస్తున్నాయి. బీజేపి సీనియర్ నేత, కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈ మధ్యాహ్నం - గర్వాల్ పార్లమెంట్ నియోజకవర్గం లోని కోడ్వార్ - బహిరంగసభలో ప్రసంగిస్తారు. గర్వాల్ లోక్ సభ స్థానం నుంచి కాంగ్రెస్ పార్టీ నుంచి గణేష్ గోదియల్, బిజెపి నుంచి అనిల్ బలూని పోటీలో ఉన్నారు. ఈ నెల 19న ఇక్కడ పోలింగ్ జరుగుతుంది. 83 లక్షల 37 వేల 914 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకుంటారు. కాంగ్రెస్, BSP, ఉత్తరాఖండ్ క్రాంతిదళ్ పార్టీలు పూర్తి స్థాయిలో ప్రచారం చేస్తున్నాయి.

ఎస్ ఎస్ డి

**ARUNACHAL PRADESH POLLING**

అరుణాచల్ ప్రదేశ్ లో నిన్న మొదటి జట్టు పోలింగ్ బృందం, ఎన్నికల సామాగ్రితో 4 మారుమూల ప్రాంత పోలింగ్ బూత్ లకు చేరుకుంది. ఈ పోలింగ్ బూత్ లు - క్రాదాది

జిల్లాలోని ‘ తాళి ’ శాసనసభ నియోజవర్గానికి చెందిన పిప్ సోరంగ్ సర్కిల్ లోనివని - అరుణాచల్ ప్రదేశ్ ప్రధాన ఎన్నికల అధికారి OSD, తోకో బాబు తెలియచేశారు. విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ఆయన - రాష్ట్రంలో 33 ఎన్నికల సంబంధింత హింసాత్మక ఘటనలు చోటు చేసుకున్నాయని, స్థానిక పోలీస్ స్టేషన్ లల్లో కేసులు నమోదయ్యాయని ఆయన తెలిపారు. వెస్ట్ కామెంగ్ జిల్లాలో ఎన్నికల సంబంధిత హింసాత్మక ఘటనలో ఒక వ్యక్తి మరణించాడని తోకోబాబు తెలిపారు. ఈనెల 19న జరిగే మొదటి విడత ఎన్నికల్లో అరుణచల్ ప్రదేశ్ లో ఏకకాలంలో లోకసభ, శాసనసభ ఎన్నికలు జరుగుతాయి.

- ఎన్ ఎస్ డి

**KG JAYAN PASSED AWAY**

ప్రముఖ సంగీత విద్వాంసులు కె.జి.జయన్ – కొచ్చిలోని - త్రిపుని తురా లో ఈ ఉదయం మరణించారు. జయన్ వెయ్యికి పైగా భక్తి గీతాలకు సంగీతం సమకూర్చారు. కొన్ని మలయాళం, తమిళ చితాల్లో సంగీత దర్శకుడిగా పని చేశారు. ఆయన, ఆయన కవల సోదరుడు KG విజయన్ దక్షిణ భారత సంగీత ప్రపంచానికి జయ - విజయ సోదరులుగా ప్రసిద్ధి చెందారు. పద్మశ్రీ గ్రహీత, జయన్- కేరళ సంగీత అకాడమి, హరివారసనమ్ పురస్కారాలను కూడ అందుకున్నారు. మలయాళం నటుడు మనోజ్ కె. జయన్ ఈయన చిన్న కుమారుడు.

- ఎన్ ఎస్ డి

IPL cricket

ఐపిఎల్ క్రికెట్ టోర్నమెంట్ లో భాగంగా నిన్న రాత్రి బెంగుళూరు ఎం. చిన్నస్వామి స్టేడియంలో జరిగిన మ్యాచ్ లో సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టు, 25 పరుగుల తేడాతో రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు జట్టును ఓడించింది. మొదట బ్యాటింగ్ చేసిన హైదరాబాద్ 20 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 287 పరుగులు చేసింది. లక్ష్య చేధనలో బెంగుళూరు జట్టు 20

ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 262 పరుగులు చేసి ఓడిపోయింది. ఈ రోజు రాత్రి కోల్ కతా లోని ఈడెన్ గార్డెన్స్ లో జరిగే మ్యాచ్ లో రాజస్థాన్ రాయల్స్ – కోల్ కతా నైట్ రైడర్స్ పోటీ పడతాయి.

- ఎన్ ఎస్ డి

**PAKISTAN RAINS**

పాకిస్థాన్ లో గత మూడు రోజుల్లో కురిసిన భారీ వర్షాల కారణంగా 36 మంది చనిపోయారు. వీరిలో ఎక్కువగా రైతులు ఉన్నారు. దీంతో దేశ నైరుతీ ప్రాంతంలో అత్యయిక పరిస్థితిని విధించారు. రానున్న రోజుల్లో మరిన్ని వర్షాలు, ఆకస్మిక వరదలు సంభవించవచ్చని, కొండ చరియలు విరిగిపడవచ్చని ఆ దేశ జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ హెచ్చరిక జారీ చేసింది. బాధితులకు తక్షణమే సహాయం అందించాలని ప్రధానమంత్రి షాబాజ్ షరీఫ్ అధికారులను ఆదేశించారు.

ఎన్ ఎస్ డి

**BJP LIST**

BJP today released lists of candidates for the ensuing Lok Sabha elections, Odisha Assembly election and By-election for Telangana and Uttar Pradesh Assembly.

BJP declared names of 21 candidates for Odisha Assembly Election. Dilip Ray has been given ticket from the Rourkela, while Sanjali Murmu will contest from Bangriposi, Narsingh Batra from Jharigam, and Amrendra Das from Jagatsinghpur.

BJP also released list of seven candidates for Lok Sabha seats in Maharashtra, Punjab, Uttar Pradesh, and West Bengal. In Maharashtra, Chhatrapati Udayanraje Bhonsle has been given ticket from Satara Lok Sabha seat. In Punjab, Parampal Kaur Sidhu has been fielded from Bathinda, and Anita Som Prakash from Hoshiarpur Lok Sabha seats. Thakur Vishwadeep Singh has been given ticket from Firozabad and Shashank Mani Tripathi from Deoria in Uttar Pradesh. Abhijit Das (Bobby) has been fielded from Diamond Harbour Lok Sabha seat in West Bengal.

Meanwhile, BJP also released list of five candidates for By-elections in Telangana and Uttar Pradesh. Dr. TN Vamsha Tilak has been given ticket from Secunderabad Cantt. in Telangana, while, OP Shrivastava from Lucknow East in Uttar Pradesh.

**REV. BIHAR PM VISIT**

Prime Minister and Senior BJP leader Narendra Modi has said that Congress and its allies are trying to use constitution as a weapon for their political benefit. Addressing a public meeting at Gandhi Maidan in Gaya in Bihar this morning, Mr. Modi said, a false narrative is being created by opposition parties to mislead people that BJP will change the Constitution. He assured that no one can change the Constitution. He said, the BJP has tried to instill the true spirit of constitution among people by institutionalizing the National Constitution Day in the country.

Prime Minister Modi said, the nefarious design of the opposition will be defeated by people of the country through vote in the elections.

Mr Modi accused Congress and its allies of abusing and insulting the Sanatan Dharma. Criticizing the erstwhile regime of RJD for poor condition of Bihar, the senior BJP leader said, RJD is the face of Jungle Raj and corruption. Mr. Modi will hold another public meeting at Rangbhoomi Maidan in Purnia this afternoon.

<><><><>

**DHARMENDRA/ GAYA/ MAIL/ 1148 HRS.**

**ARUNACHAL PRADESH POLLING**

In Arunachal Pradesh, the first batch of polling team was airlifted with polling materials to four interior and remote polling booths yesterday. These polling booths are in Pip-sorang circle under Tali Assembly constituency in Kra Daadi district. This was informed by Toko Babu, OSD to Arunachal Pradesh Chief Electoral Officer in a press briefing last evening.

He said, the team will be stationed at Tali and from there they will undertake foot march to reach the four respective polling booths.

Mr. Babu said that for the remaining polling stations, where foot march will be required, the polling teams will leave on April 17 for their respective polling stations from district headquarters.

He also informed that in the state, 33 poll related incidents of violence have been reported so far and cases are registered at the respective police stations. He added that one person have lost his life in poll related violence in West Kameng District.

Arunachal Pradesh is going for simultaneous Lok Sabha and Assembly polls in a single phase on April 19.

**J&K: SHAH- PILOT**

In Jammu and Kashmir, ahead of the Lok Sabha polls, senior BJP leader and Union Minister Amit Shah and senior Congress leader Sachin Pilot are gearing up to address the gatherings in Jammu and Kathua today. Akashavani Jammu Correspondent reports

that Mr. Shah will address a public rally at Manhas Biradari Ground near Paloura while Mr. Pilot will address rallies in Kathua. With the first phase of campaigning nearing its conclusion, these rallies hold strategic significance, particularly in hotly contested constituencies like Udhampur and Jammu. In Udhampur, the battle is primarily between Union Minister Jitendra Singh and Congress' Choudhary Lal Singh, with other candidates also vying for attention. The constituency heads to the polls on April 19th. Similarly, in Jammu, the main contest is between BJP's Jugal Kishore and Congress' Raman Bhalla, with other parties also in the fray. This constituency is spread over four districts and is scheduled for elections in the second phase on April 26th. <><>

**KG JAYAN PASSED AWAY**

Noted Carnatic Musician K G Jayan passed away at Tripunithura in Kochi early this morning. He was 90. Known for his devotional songs, Jayan composed more than 1000 songs and has been the music director for a few Malayalam and Tamil films. He, along with his twin brother, late KG Vijayan was known in the world of South Indian music as Jaya-Vijaya brothers.

A Padmasree recepient, Jayan was also awarded the Kerala Sangeetha Akademi and the Harivarasanam Awards. Malayalam actor Manoj K Jayan is his younger son.

**BIHAR PM VISIT**

Prime Minister and Senior BJP leader Narendra Modi will address two public meetings today in Gaya and Purnia in Bihar in support of NDA candidates.

First election rally will be held in Gaya parliamentary constituency where Mr. Modi will address a public meeting at Gandhi Maidan this morning. The second public meeting will be held at Rangbhoomi Maidan in Purnia this afternoon.

After the announcement of Lok Sabha elections, this is the third visit of Prime Minister Modi to Bihar.

Earlier, he had held public meetings in Jamui and Nawada parliamentary constituencies this month. Polling will be held in Gaya in the first phase of Lok Sabha elections on 19th April, while Purnia Lok Sabha segment will go to the polls on 26th April in the second phase. <><>

**WB- PM**

Prime Minister and Senior BJP leader Narendra Modi will address two public meetings in West Bengal today.

He will address a Vijay Sankalpa Yatra at Balurghat railway ground in support of party's Lok Sabha candidate from Balurghat parliamentary constituency. Later in the

day, he will address another meeting at Raiganj. <><>

In IPL cricket, Sunrisers Hyderabad defeated Royal Challengers Bengaluru by 25 runs at the M.Chinnaswamy Stadium in Bengaluru last night. Chasing a target of 288 runs, Royal Challengers Bengaluru made 262 for the loss of seven wickets in the stipulated 20 overs.

Kolkata Knight Riders will take on Rajasthan Royals at Eden Gardens in Kolkata today. The match will begin at 7:30 this evening.